## కాంగ్రెస్ దుష్ప్రచారాలు ఆపాలి

- రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు జగన్మోహన్‌రెడ్డి



ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 11: తాను కాంగ్రెస్‌లో చేరుతున్నానని లేనిపోని దుష్ప్రచారాలను శివకుమార్‌రెడ్డి మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కోట్ల జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుకోవాలని చూస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదు, లీడర్లు లేరని అందుకే వేరే పార్టీ నాయకులను మభ్యపెట్టి తమలో కలుపుకోవాలని చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో శివకుమార్‌రెడ్డి పాచికలు పారవని అన్నారు. నారాయణపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ క్యాడర్ చెక్కచెదరలేదన్నారు. ఇది కాంగ్రెస్ ఆడుతున్న మైండ్ గేమ్ అని అన్నారు. తన క్యాడర్‌కు ఎల్ల వేళలా తోడుండి కాపాడుకుంటానని దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

## స్థాయికి మించి మాట్లాడితే బుద్ధి చెబుతాం

హన్వాడ, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేందర్‌రెడ్డి స్థాయి మరిచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై మాట్లాడితే తగ్గిన బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, ఎంపీపీ బాల్‌రాజ్, ఎంపీటీసీ వడ్ల శేఖర్ మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వల్లే మీ అమ్మ జెడ్పీటీసీగా ఎన్నికయ్యిందని గుర్తించుకోవాలన్నారు. మీరు వలసజీవులని, మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే నాయకులు కారన్నారు. మండల ప్రజల్లో చిచ్చుపెడితే తగ్గిన బుద్ధి తప్పదన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. మండల ప్రజలంతా మంత్రి వెంటే ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కొండ లక్ష్మయ్య, సింగిల్ విండో వైస్ చేర్మన్ కృష్ణయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ నరేందర్, ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు జంబులయ్య, కొండ బాలయ్య, శ్రీనివాసులు, సత్యం, మాధవులుగౌడ్, వెంకట్రాములు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

## ముగిసిన క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 11: లిటిల్ స్కాలర్స్ స్కూల్ ఆధ్వర్యంలో స్థానిక ఎండీఏసీ మైదానంలో నిర్వహించిన జలజం సత్యనారాయణ స్మారక అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నీ విజేతగా స్వామినారాయణ గురుకుల పాఠశాల జట్టు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్వామినారాయణ గురుకుల పాఠశాల జట్టు లిటిల్‌స్కాలర్స్ జట్లు తలపడగా స్వామినారాయణ గురుకుల జట్టు విజయం సాధించి చాంపియన్‌గా నిలువగా, లిటిల్‌స్కాలర్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది. మూడో స్థానంలో గెలాక్సీ జట్టు నిలిచింది. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా క్రికెట్ సంఘం సెక్రెటరీ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజ మన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జలజం సత్యనారయణ పేరిట టోర్నీ నిర్వహించడంపై కుటుంబసభ్యులను అభినందించారు. కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరక్టర్ విదూషిరాయ్, వైశేషిరాయ్ ప్రిన్సిపాల్ రవీందర్, ఎండీసీఏ ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, అశోక్, కౌన్సిలర్ కిశోర్, పీఈటీ వినోద్‌కుమార్, అరుణ్ కుమార్, నాసర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీఅందుకుంటున్న విజేత జట్టు

# ఓటమి భయంతోనే కామారెడ్డికి

- రేవంత్‌రెడ్డిని కొడంగల్ ప్రజలు నమ్మరు
- 46 వేల మెజార్టీ సాధిస్తాం
- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి, నవంబర్ 11 : కొడంగల్‌లో ఓడిపోతానని ముందే గ్రహించిన రేవంత్ రెడ్డి కామారెడ్డికి పారిపోయాడని కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కోస్గి మండలంలోని నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి, తోగాపూర్, ముక్తిపాడ్, ముంగిమళ్ల, ముశ్రీఫా, బోల్వాన్ పల్లి, పీసీ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డిచెప్పే మాయ మాటలు కొడంగల్ ప్రజలు నమ్మ రన్నారు. కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగి ప్రచారం చేయడం చేతకాక రాత్రి వేళ్లల్లో దొంగల్లా నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నమ్మి కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయామని తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటేయాలని కర్ణాటక ప్రజలు చెబుతున్నారని గుర్తు చేశారు. ఐదేండ్లు కొడంగల్‌కు రాని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వచ్చి మాయ మటాలు చెప్పితే కొడంగల్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కొడంగల్ నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీ 46వేల మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసు కుంటానన్న రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఎట్లా పోటీచేస్తున్నావని ప్రశ్నించారు. అనంతరం ఆయన నియోజ కవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చే పట్టిన అభివృద్ధి గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తోగాపూర్ గ్రామంలో రాధిక అనే మహిళ రేకుల షెడ్డులో ఉండడం చూసి వివరాలు అడిగి తెలుసుకొగా భర్త వదిలివెళ్లిపోయాడని ఇద్దరి పిల్లలతో ఒంటరిగా ఉంటున్నాని కన్నీరు పెట్టగా ఎమ్మెల్యే నూతన ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. కడంపల్లిలో 20మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, వైస్ ఎంపీపీ సాయిలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతు రెడ్డి, నాయకులు సుభాష్, అంజిలయ్య, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మోహన్ గౌడ్, రాము నాయక్, వెంకట్ నర్సింహులు , విష్ణు, రాములు, సాయి, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.



కోస్గి మండలం చంద్రవంచలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

### గ్రామాలన్నీ గులాబీ మయం

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్11: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో గ్రామాలన్ని గులాబీమయమౌతున్నాయని కొడంగల్ ఎమ్మె ల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దోరేపల్లి వార్డు సభ్యుడు మొగులాలి ఆధ్వర్యంలో 80 మంది మైనార్టీ యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశ ప్రజలు దృష్టి తెలంగాణ వైపు మళ్లిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే నన్ను మరోసారి గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



మద్దూర్ మండలంలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

## హోరాహోరీగా హ్యాండ్‌బాల్ టోర్నీ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో శ్రీనివాస్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 11: జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాల, బాలికల హ్యాండ్‌బాల్ టోర్నీ హోరాహోరీగా కొనసాగుతున్నది. శనివారం రెండో రోజూ పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాక్షించారు.

**బాలికల విభాగంలో..**

బాలికల విభాగంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో వరంగల్ జట్టు 15-01 స్కోర్‌తో ఆదిలాబాద్ జట్టుపై, మహబూబ్‌నగర్ జట్టు 13-01తో మెదక్‌పై, వరంగల్ జట్టు 9-2తో ఆదిలాబాద్‌పై, 8-4తో మహబూబ్‌నగర్‌పై గెలిచింది. ఖమ్మం జట్టు నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్‌పై వరుసగా గెలుపొందగా రంగారెడ్డి జట్టు కరీంనగర్, నల్గొండపై విజయం సాధించింది. నిజామాబాద్ జట్టు నల్లగొండ, కరీంనగర్‌పై గెలిచింది.

**బాలుర విభాగంలో..**

మహబూబ్‌నగర్‌జట్టు 12-01తో నిజామాబాద్‌పై, 16-04తో నల్గొండపై, 14-09తో కరీంనగర్‌పై విజయం సాధించింది. కరీంనగర్ జట్టు నిజామాబాద్, నల్లగొండపై, వరంగల్ జట్టు ఖమ్మం, హైదరాబాద్‌పై, రంగారెడ్డి జట్టు కరీంనగర్‌పై, మెదక్ జట్టు హైదరాబాద్‌పై , ఖమ్మం జట్టు మెదక్‌పై విజయం సాధించాయి.

కార్యక్రమంలో అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి, టోర్నీ ఆర్గనైజర్ జీయాఉద్దీన్, అహ్మద్‌హుస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్‌ఫైనల్‌కు పీయూ జట్టు

పాలమూరు, నవంబర్ 11: సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కబడ్డీ పోటీల్లో శనివారం పాలమూరు యూనివర్సిటీ పురుషుల జట్టు జేఎన్‌టీయూ కాకినాడ జట్టుపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుందని పీయూ ఫిజికల్ డైరెక్టర్ డా.శ్రీనివాసులు తెలిపారు. అదే విధంగా విక్రమ్ సింహపూరి యూనివర్సిటీపై 51-14 పాయింట్ల తేడాతో రెండవ మ్యాచ్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ కేరళ 32-27 పాయింట్ల తేడాతో గెలిచిందని, మూడో మ్యాచ్‌లో కర్పగాం యునివర్సిటీ కోయంబత్తూర్‌పై 35-31 పాయింట్లతో, 4వ మ్యాచ్ భారతీసదన్ యూనివర్సిటీ పై 38-34 పాయింట్ల తేడాతో, 5వ మ్యాచ్ ఫ్రీస్ట్ యునివర్సిటీ తమిళనాడు పై 43-41 పాయింట్లతో గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుందని తెలిపారు. సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కబడ్డీ పోటీల్లో పీయూ జట్టు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోవడంపై పీయూ ఉపకులపతి ప్రొఫెసర్‌లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు, వివిధ విభాగాల అధిపతులు వెంకటప్ప, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యకం చేశారు.



క్వార్టర్ ఫైనల్‌కు చేరిన పీయూ జట్టు